మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

మంగళవారం 10 డిసెంబరు 2024 పేజీలు 8

## డాడీస్ రోడ్ క్యూ ఆర్ సదుపాయాల గురించి తెలుసుకోవాలి

### - ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి



**కోయిల్‌కొండ మేజర్‌న్యూస్:** డాడీస్ రోడ్‌క్యూఆర్ సదుపాయాల గురించి వాటి ప్రయోజనాల గురించి వాహనదారులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి సూచించారు. డాడీస్ రోడ్ క్యూఆర్ స్టిక్కర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. నారాయణపేట జిల్లా ప్రాన్చే జార్ సి నారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ డాడీస్ క్యూఆర్ స్టిక్కర్ వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ స్టిక్కర్ వలన వాహన ప్రమాద సమయాలలో తక్షణమే కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించడం జరుగుతుందన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి రక్తం కోసం రక్తదాతలకు సందేశం పంపించడం జరుగుతుందన్నారు.

మిగతా 2లో

## నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మేగా రెడ్డి



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్:** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో సోమవారం తూడి మేఘారెడ్డి పర్యటించి చౌరస్తాలో గల మహర్షి వాల్మీకి విగ్రహం కు పూలమాల అలంకరణ చేసి, అక్కడినుండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంకు పూలమాల అలంకరణ చేశారు. తధానంతరం అక్కడినుండి ప్రభుత్వస్కూల్ నందు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి తన ధ్యేయమని గడిచిన ఒక సంవత్సర ప్రజాపాలన కాలంలో దాదాపు 200 కోట్ల రూపాయలు వనపర్తి నియోజకవర్గం అభివృద్ధికి మంజూరు చేయించానని కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వం అని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్క సామాన్యునికి న్యాయం జరుగుతుందని, మన వెంకటాపురం గ్రామంలో ఎలక్షన్ టైం లో నేను చెప్పిన మాటకు కట్టుబడి నేను ఒక సేవకుడిగానే పని చేస్తానని వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గారు మాట్లాడడం జరిగింది. కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ బీసీ సెల్ పలుస రాజా గౌడ్ వెంకటాపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటస్వామి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కురుమన్న,మండల ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి ఆశన్న, శ్రీరంగాపూర్ లో డైరెక్టర్ ఎస్ శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు యువనాయకులు విజయకుమార్ వెంకటాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు ఈ ప్రసన్న కుమార్, వెంకటస్వామి మరియు కాంగ్రెస్ అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 15,16 తేదీలో గ్రూప్ 2 పరీక్షలు

**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్ 2 పరీక్ష ఓ.ఎం.ఆర్ ఆధారంగా జిల్లాలో ఈ నెల 15,16 తేదీలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. ఉదయం 10 గంటల నుండి 12.30 వరకు,మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు సెషన్ లలో నిర్వహించ నున్నట్లు ఆమె తెలిపారు. జిల్లాలో 54 పరీక్షా కేంద్రాలలో నిర్వహిస్తునట్లు,20554 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు ఆమె తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తెలంగాణా పబ్లిక్ సర్వీస్ కమీషన్ జారీ చేసిన సూచనలు పాటించాలని ఆమె తెలిపారు .అభ్యర్థులు హాల్ టికెట్లను ఈ నెల 9 వ తేదీ నుండి డౌన్ లోడ్ చేసుకోవటానికి వెబ్ సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్‌పై ముద్రించిన సూచనలను తప్పకుండా చదవాలని సూచించారు.

### గ్రూప్ 2 పరీక్ష నిర్వహణ ఏర్పాట్లు సమీక్షించిన అదనపు కలెక్టర్

..తెలంగాణా పబ్లిక్ సర్వీస్ కమీషన్ జిల్లాలో ఈ నెల 15,16 తేదీలలో నిర్వహించే గ్రూప్ 2 పరీక్షలు నిర్వహణ కు అన్ని ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పోలీస్,రెవెన్యూ,విద్యా,ఆర్.టి.సి,విద్యుత్ అధికారులతో సమావేశం నిర్వహించి పరీక్ష ఏర్పాట్లు సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద శాంతి భద్రతలు నిర్వహణ, పర్యవేక్షణ, చెకింగ్, బందోబస్తుకు పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని అదనపు ఎస్.పికి సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద మెటల్ డిటెక్టర్‌లు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష తేదీలలో నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రం లకు సకాలం లో అభ్యర్థులు చేరుకునే విధంగా పరీక్ష తేదీ లలో తగిన బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్.టి.సి. అధికారులను ఆయన ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద అత్యవసర మందుల తో ఫస్ట్ ఎయిడ్ కు వైద్య సిబ్బంది ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆయన ఆదేశించారు. జిల్లా ఇంటర్మీడియట్ విధ్య అధికారి స్క్రైబ్ లను నియమించాలని ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాల లో సి.సి.కెమెరా లు ఏర్పాటు చేసేలా ఏజెన్సీ తో సమన్వయం చేసుకోవాలని కలెక్టరేట్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు. కాన్ఫిడెన్షియల్ ఇతర మెటీరియల్ భద్రపరచుటకు స్ట్రాంగ్ రూం ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రం చుట్టూ జిరాక్స్ కేంద్రాల ను మూసి వేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశం లో అదనపు ఎస్.పి రాములు, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు,%ణజ=దీ% డి.ఎస్.పి రమణ రెడ్డి, ఆర్.డి. ఓ నవీన్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా కె. కృష్ణ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు వారధిగా జర్నలిజం నిలవాలి

- సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు ప్రత్యేక కోటా అమలు చేయాలి : టీయూడబ్ల్యుజె (ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి గుండ్రాంతి మధుగౌడ్
- ఇతర యూనియన్ల నుంచి టీయూడబ్ల్యుజె (ఐజేయూ)లో చేరిన 93 మంది జర్నలిస్టులు
- విజయవంతమైన టీయూడబ్ల్యూజే ఐజేయూ తాలూకా సమావేశం
- ఏకగ్రీవమైన నాగర్ కర్నూల్ తాలూకా కమిటీ ఏకగ్రీవం



నాగర్ కర్నూల్ లో మాట్లాడుతున్న టియుడబ్ల్యూజేఐజేయు రాష్ట్ర కార్యదర్శి జి మధు గౌడ్



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రజలకు వారధిగా జర్నలిజం నిలవాలని టియుడబ్ల్యూజె ఐజెయు రాష్ట్ర కార్యదర్శి గుంద్రా%శీ%తి మధుగౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పీఏసీఎస్ మీటింగ్ హాల్లో సోమవారం యూనియన్ జిల్లా అధ్యక్షుడు గోలి సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన టీయూడబ్ల్యుజె (ఐజేయూ) తాలూకా సమావేశానికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో విలువలతో కూడిన జర్నలిస్టు యూనియన్ టియుడబ్ల్యూజె (ఐజెయూ) ఒక్కటేనన్నారు. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా యూనియన్ జర్నలిస్టుల పక్షాననే నిలుస్తుందని, జర్నలిస్టుల సంక్షేమానికై సమిష్టి నిర్ణయాలు, ఐక్య కార్యచరణ అమలు చేస్తుందన్నారు. యూనియన్ లో ప్రాథమిక సభ్యుల నుంచి రాష్ట్ర స్థాయి నాయకుల వరకు సమాన గౌరవం, సమాన హక్కులు ఉంటాయన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో జర్నలిస్టులకు ప్రత్యేక కోటా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ నిరంతరం పని చేస్తుందన్నారు. జర్నలిస్టుల చిరకాల సమస్యలైన డబల్ బెడ్ రూం, హెల్త్ కార్డులు, అక్రిడేషన్లు అందరికీ అందే విధంగా పారదర్శకంగా యూనియన్ జిల్లా, రాష్ట్ర నాయకత్వం నిర్విరామంగా కృషి చేస్తుందన్నారు. మీడియా అకాడమీ ఛైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి ఎల్లప్పుడూ జర్నలిస్టుల పక్షమేనన్నారు. ఆయన ప్రమాణ స్వీకారం చేసినప్పుడు కూడా ఈ విషయాన్ని స్పష్టం చేసినట్లు గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎన్నో ఏండ్ల నుంచి పెండింగులో ఉన్న సమస్యల పరిష్కా రం కోసం రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ స్పష్టమైన అవగాహనతో కృషి చేస్తున్నారని తెలిపారు. మీడియా అకాడమీ ఛైర్మెన్, రాష్ట్ర అధక్షులు నిత్యం జర్నలిస్టులకు వెన్నంటే ఉంటారన్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోలి సుదర్శన్ రెడ్డి, రాములు నాయక్ లు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని జర్నలిస్టులందరూ ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉన్నద న్నారు. మండల స్థాయి నుంచి యూనియన్ బలోపేతం చేసి యూనియన్ పట్ల జర్నలిస్టుల విశ్వాసం పెంపొందించేందుకు కృషి చేస్తామన్నారు. సీనియర్ జర్నలిస్టులు పలుస విజయ్ కుమార్, కంది కొండ మోహన్, పుట్టపాగ వెంకట స్వామిలు మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి, జర్నలిస్టుల సంక్షేమానికి సమిష్టిగా పని చేస్తామన్నారు. విలువలతో కూడిన జర్నలిజాన్ని కాపాడే బాధ్యత ప్రతి జర్నలిస్టుపై ఉందని గుర్తు చేశారు.

●అనంతరం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్, టీయూ డబ్ల్యుజె-143 యూనియన్ ల నుంచి 93 మంది టియుడబ్ల్యూజె (ఐజెయు) యూనియన్ లో చేరారు. ఈ సందర్భంగా కొత్తగా చేరిన సీనియర్ జర్నలిస్టులకు రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సభ్యత్వాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాంరెడ్డి, శ్యామ్, జిల్లా నాయకులు కొండకింది మాధవరెడ్డి, పట్టాభి, కొల్లాపూర్ తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు రాజేందర్, వెంకటస్వామి, సీనియర్ జర్నలిస్టులు కంది కొండ రమేష్, హకీమ్ కిషోర్, పంగిడి చెరువు వెంకటస్వామి, అవుట వెంకటస్వామి, బాలకృష్ణ,

మిగతా 2లో

## డాడీస్ రోడ్ క్యూ ఆర్ సదుపాయాల గురించి తెలుసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

వాహనాలకు సంబంధించిన లైసెన్స్ ఆర్‌సి వంటి అమలు పత్రములు ఈ యాప్ నందు భద్రపరుచుకోవచ్చు అన్నారు. డాడీస్ యాప్‌తో వాహనా దారుల భద్రతకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై విద్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి నాయక్, గోపాల్ విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు వారధిగా జర్నలిజం నిలవాలి

(మొదటిపేజీ తరువాయి)



రామకృష్ణ, అవుట శ్రీనివాసులు, రమేష్, శ్రీనివాస్, లక్ష్మీపతి, యూనియన్ సభ్యులు దస్తగిరి, ఎస్ ఎస్ బాబు, సుదర్శన్, పృథ్వీ, కిషోర్, శ్రీధర్, నరేష్, జహీర్, ముబీన్ ఖాన్, అనీస్ ఖాన్, సహదేవుడు పాల్గొన్నారు.

***ఏకగ్రీవంగా తాలుకా కమిటీ ఎన్నిక..***

ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన సీనియర్ నాయకులు బాల స్వామి, శేఖర్, వెంకట్ ల సమక్షంలో నాగర్ కర్నూల్ తాలూకా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గ తాలూకా అధ్యక్షులుగా సందు యాదగిరి (జనం సాక్షి బ్యూరో), ప్రాధాన కార్యదర్శిగా సాయిలు సాగర్ (హెచ్‌ఎం టివి) ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం.డి. దర్వేష్ ఖాద్రి (మనం దిన పత్రిక), హౌసింగ్ ఇంచార్జ్ గా సీనియర్ జర్నలిస్టు దినకర్, కోశాధికారిగా అల్లం పల్లి రమేష్ ( జనం సాక్షి), ఉపాధ్యక్షులుగా దిలీప్ (నమస్తే తెలంగాణ, తిమ్మాజిపేట) శ్రీరాములు (సాక్షి, తెలకపల్లి), రాంప్రకాష్ (బిగ్ టీవీ), జాయింట్ సెక్రెటరీలుగా ఎం.డి.నజీర్ అహ్మద్ (రహనుమా-ఎ-దక్కన్ ఉర్దూ డైలీ, స్టాఫ్ రిపోర్టర్), బంగారయ్య (సూర్య దిన పత్రిక , బిజినేపల్లి), నరేందర్ (ఈనాడు, తాడూరు), లీగల్ అడ్వైజర్ గా రాంబాబు (న్యూస్ బూమ్ ఇంగ్లిష్ డైలీ), కార్యవర్గ సభ్యులుగా కొమ్ము మన్యం (సాక్షి తిమ్మాజిపేట), మిద్దె బంగారయ్య (దిశ బిజినపల్లి), భరత్ (రాజ్ న్యూస్), వెంకట్ నారాయణ (దిశ తాడూరు), సాయి (ఆంధ్ర ప్రభ తెలకపల్లి), బైరెడ్డి వెంకట్ రెడ్డి(జనం సాక్షి, నాగర్ కర్నూల్), కావలి కృష్ణ (వాయిస్ ఆఫ్ వర్డ్స్, ఇంగ్లీష్ డైలీ నాగర్ కర్నూల్)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా, రాష్ట్ర నాయకులు కొత్త కార్యవర్గానికి శుభాకాంకాశాలు తెలిపారు.

## నేడు ఆశా వర్కర్ల జీతాలు పెంచాలని చలో హైదరాబాద్



**పాలమూరు మేజర్ న్యూస్:** ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నేడు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు సిఐటి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.కురుమూర్తి తెలిపారు. తెలంగాణ హెల్త్ కమ్యూనిటీ వర్కర్స్ యూనియన్ (ఆశా యూనియన్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కృష్ణ కు వినతి పత్రం అందజేసినారు. గత 19 సంవత్సరాలుగా ఆశ వర్కర్లు ఎన్నో రకాల సర్వేలు చేస్తూ, ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నారని. పాలక ప్రభుత్వం పారితోషికాళిస్తూ మోసం చేస్తున్నాయని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆశాలకు 18 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు. రాశాలు తమ హక్కుల కోసం చలో కమిషనరేట్ కార్యక్రమం చేపట్టారని దీనికి అనుమతి కోరారు. కార్యక్రమంలో ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి సాధన, యాదమ్మ, పద్మ, మహాలక్ష పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చింది 6 అబద్ధాలు 66 మోసాలు




**కోస్గి మేజర్ న్యూస్:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం జరుపుకుంటున్న ఏడాది విజయోత్సవాలకు అర్థం లేదని కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చింది 6అబద్దాలు 66 మోసాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాస్ అన్నారు.సోమవారం కోస్గి పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన వైఫల్యాలపై బీజేపీ అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ కుంద్రు నర్సింలు ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొని మాట్లాడారు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 100 రోజుల్లో ఇచ్చిన హామీలను పూర్తి చేస్తానని నమ్మించి అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ప్రజా వ్యతిరేఖ విధానాలతో పాలన కొనసాగిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో అమలు కానీ అబద్ధపు హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రతాపరెడ్డి. రాష్ట్ర నాయకులు బంటు రమేష్ రాష్ట్ర ఓబిసి సభ్యులు బాబయ్య నాయుడు. అసెంబ్లీ కో కన్వీనర్ కోటకొండ రాము. అసెంబ్లీ ఐటీ సోషల్ కన్వీనర్ ముకుందు,ఓబీసీ కన్వీనర్ నరేష్.బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బద్రినాథ్, మండలాల అధ్యక్షులు సీబీ వెంకటేష్,పట్టణ అధ్యక్షుడు బీడీల శ్రీకాంత్, సతీష్, కార్యకర్తలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి

### - సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్‌కి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వినతి



**పాలమూరు మేజర్ న్యూస్:** మూడు నెలలు పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని కోరుతూ.. తెలంగాణ మెడికల్ కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సురేష్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు పీ.సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పనిచేసే ఆయా విభాగాల కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు మూడు నెలలగా వేతనాలు ఇవ్వకుంటే వారి కుటుంబాలు ఎలా పోషించుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు ఇవ్వకపోవడం వల్ల కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఏజెన్సీ నిర్వాహకులను అడిగితే బడ్జెట్ లేదనే కారణాలతో దాటవేసే ధోరణి అనుసరిస్తున్నారని తెలిపారు. ప్రతి నెల అందించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఏఐటీయూసీ సంఘం బ్రాంచ్ నేతలు, ఒప్పంద ఉద్యోగులు బుచ్చన్న, పాండు, శ్రీను, బాలకృష్ణ, మురళి, నరసింహ, జ్యోతి పాల్గొన్నారు.

## ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి



**పాలమూరు మేజర్ న్యూస్ :** జిల్లాలో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఫోరం అధ్యక్షుడు ఎ.రాజసింహుడు విజ్ఞప్తి చేశారు.సోమవారం స్థానిక రీజనల్ మేనేజర్ కార్యాలయంలో ఇటీవలే నూతనంగా బదిలీ పై వచ్చిన ఆర్టీసీ ఆర్‌ఎం సంతోష్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా రాజసింహుడు మాట్లాడుతూ ఆర్టీసీ క్లినిక్ లో మందులు సరఫరా కావడం లేదని,డాక్టర్,ఫార్మాసిస్ట్ లేరని ఆర్‌ఎం దృష్టికి తెచ్చారు.అలాగే కారుణ్య నియామకాలను చేపట్టాలని,గత ఆగస్టు నుండి రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఇంత వరకు గ్రాజ్యూవిటీ చెల్లించలేదనే తదితర అనేక సమస్యలు పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అనంతరం నూతనంగా బదిలీ పై వచ్చిన పర్సనల్ ఆఫీసర్ సుజాతను కలిసి శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు ఉమేష్ కుమార్, జెఎన్.రెడ్డి, రవీందర్ రెడ్డి, కొండాపూర్ భాస్కర్, బొక్క నర్సింహులు, ఎస్ఆర్.గౌడ్, బుచ్చన్న, డేవిడ్,కృష్ణ, రియాజోద్దీన్, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి తొలివిగ్రహం కృష్ణలోనే -మండల కాంగ్రెస్ నాయకులు



**కృష్ణ మేజర్ న్యూస్:** తెలంగాణ తల్లి తొలి విగ్రహం కృష్ణ మండలంలోని టైరోడ్ చౌరస్తాలో ఏర్పాటు చేశారని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. సోమవారం మండలంలోని టైరోడ్ ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర కాంగ్రెస్ పార్టీ జాతీయ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ జన్మదినం పురస్కరించుకుని మండల కాంగ్రెస్ నాయకులు అధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆనంతరం కేక్ కట్ చేసి ఆప్యాయంగా ఒకరికొకరు స్వీట్ తినిపించుకున్ని సోనియా గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో పాదయాత్ర సందర్భంగా రాష్ట్ర సరిహద్దులోని తెలంగాణలోకి అడుగుడిన ప్రాంతం కృష్ణ మండలం టైరోడ్ లో తెలంగాణ తల్లి మొట్టమొదటి విగ్రహం ఏర్పాటు చేశారని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అదే తల్లి విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించి సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ చేయడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అచ్చమైన తెలంగాణ, ఆడబిడ్డల కట్టుబొట్టు ఉట్టిపడేలా నిండైన రూపం, సాంస్కృతిని ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉందన్ని పేర్కొన్నారు. చూడగానే మన ఇంటి ఆడబిడ్డలా విగ్రహం రూపొందించారన్నారు. కుడి చేతితో తెలంగాణ ప్రజలకు అభయహస్తం చూపుతూ, ఎడమ చేతితో పండించే ముఖ్యమైన పంటలను ధరించి తెలంగాణ వ్యవసాయానికి గల ప్రాముఖ్యతను చాటి చెబుతుందన్నారు. వస్త్రధారణలో ఆకుపచ్చని రంగు పచ్చని పంటలను, ఎరుపు రంగు తెలంగాణ ధీర వనితల పోరాటాని, విగ్రహ పీఠంలో తెలంగాణ బిడ్డల పోరాటాలకు ప్రతీకగా బిగిసిన పిడికిళ్ళు సూచిస్తాయని తెలిపారు. అంతకుముందు విగ్రహాన్ని జలాలతో శుభ్రపరిచి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాజప్ప గౌడ, యుత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్,సీనియర్ నాయకులు పల్లె సురేష్, మాగనూర్ అధ్యక్షులు ఆనంద్ గౌడ్, మక్తల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేణుగౌడ్,వాకిటి నారాయణ,శివరాజప్ప, అంజనేయులు,కృష్ణమూర్తి, శ్రీనివాసులు, నాగప్ప, నాగేశ్వరరావు, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్, రవికుమార్, చంద్రకాంత్ గౌడ్, లక్ష్మా రెడ్డి , వేణుగోపాల్, మహేష్, రాకేష్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడలు విజయవంతం చేద్దాం

### - చేయూతనందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

### - 10, 11వ తేదీల్లో మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడలు



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడా పోటీలకు రాజాపూర్ మండల కేంద్రం ముస్తాబవుతోంది. ఈనెల 10, 11వ తేదీల్లో నిర్వహించే ఈక్రీడలను మండల యువకులు, క్రీడాకారులు సద్వినియోగం చేసుకుని తమ తమ ప్రతిభను కనబరచాలని పలువురు పేర్కొన్నారు. క్రీడలు విజయవంతం అయ్యేందుకు కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్ తన వంతుగా 10000 చేయూతను అందించగా, మరో కాంగ్రె స్ పార్టీ సీనియర్ నాయకులు కల్లేపల్లి భరత్ కుమార్ రెడ్డి 10000 అందజేశారు. అలాగే రాజాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వనపర్తి నరహరి 5000 అందించగా, రాజాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోనెల రమేష్ 5000 రూపాయలు తన వంతుగా సహాయం అందించి క్రీడలను విజయవంతం అయ్యేం దుకు కృషి చేస్తున్నట్టు వారు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన క్రీడాకారులు, యువకులు ఈ క్రీడల్లో పాల్గొని తమ తమ ప్రతిభను చాటాలన్నారు.

## బిసి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలి - బీసీ జాగృతి సేన



**జడ్చర్ల మేజర్ న్యూస్:** బీసీ సప్లై ఏర్పాటు చేసి అసెం బ్లీలో చట్టబద్ధత కల్పించా లని బీసీ జాగృతి సేన నాయకులు సీఎం రేవంత్ రెడ్డిని డిమాం డ్ చేశారు. జడ్చర్ల మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో బిసి జాగృతి సేన మండల నాయకుల సమావేశం నిర్వహించారు. బిసి జాగృతి సేన కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయకుమార్, మండల అధ్యక్షులు బొల్లెమోని నిరంజన్, ప్రధానకార్యదర్శి గొడుగు నర్సిములు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి బిసి సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి చట్టబద్ధత కల్పించి కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా ప్రతి వార్షిక బడ్జెట్లో బిసి ల సమగ్ర అభివృద్ధికి 30 వేల కోట్లు కేటాయించాలని కోరారు. బీసీ కార్పొరేషన్ బీసీ ఫెడరే షన్ ల ద్వారా బీసీ సామాజిక వర్గానికి చెందిన నిరుద్యోగ యువతకు 100శా తం రాయితీతో రుణాలు అందించి ఉపాధి కల్పించాలని, గురుకుల పాఠశాలల ను సంబంధిత అధికారులు తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య, నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో గ్రంథాలయాలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు స్టడీ మెటీరియల్ అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కట్ట మురళి, శివ శంకర్,పట్టణ ప్రధాన కార్యదర్శి, వెంకటేష్, మండల ప్రచార కార్యదర్శి రాములు, మండల సహాయ కార్యదర్శి చెన్నయ్య, శివ నాయి, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

## గార్లపాడు గ్రామాన్ని నూతన మండలంగా ప్రకటించాలి

### మండల జేఏసీ కన్వీనర్ వెంకట్రాంరెడ్డి



**కోయిలకొండ మేజర్ న్యూస్:** కోయిలకొండ మండలంలోని గార్ల పాడు గ్రామాన్ని నూతన మండలంగా ప్రకటించాలని మం డల జేఏసీ కన్వీనర్ వెంకట్రా మిరెడ్డి, జేఏసీ నేతలు దామాయపల్లి వెంకటేష్‌లు డిమాండ్ చేశారు. నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి గార్లపాడు గ్రామాన్ని మండలంగా ప్రస్తావించడం కాకుండా ప్రకటింపజేయాలని జేఏసీ నేతలు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలోపే గార్లపాడు గ్రామాన్ని మండలం గా ప్రకటించి కొత్త మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మండల సాధన సమితి నేతలు అన్నారు. జంగం ఆంజనేయులు, పేట రాజు, బొట్టు వెంకటయ్య, వెంకటయ్య చారి, హరిజన బాలప్ప, ఊదరి గోపాల్, వీరయ్య, కమ్మరి సురేష్ పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే రాష్ట్ర వ్యాప్త ఆందోళన

### - సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ - జడ్చర్లలో మాజీ సర్పంచ్‌ల అరెస్టు



**జడ్చర్ల మేజర్ న్యూస్:** పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని సర్పంచ్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో 2019 – 2024 కాలవ్యవధిలో సర్పంచులుగా కొనసాగి రాష్ట్రవ్యాప్తంగా బిల్లులు అందని సర్పంచులు ఛలో అసెంబ్లీ కార్యక్రమం పిలుపునిచ్చి మంత్రులకు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వాలి అనే రాష్ట్ర వ్యాప్త కార్యక్రమం నేపథ్యంలో సోమవారం జడ్చర్ల లోనే మాజీ సర్పంచ్లను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రనిల్ చందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపులు చేస్తున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం టీ ఎస్ ను టి జి గా మార్చడానికి రూ.2700 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. కానీ కేవలం 1300 కోట్లు ఉన్న సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. గ్రామపంచాయతీలలో వీధిలైట్ల నిర్వహణ, అంతర్గత మురుగు కాలువల ఏర్పాటు, పల్లె ప్రకృతి వనం, రైతు వేదిక, వైకుంఠధామం, మనఊరు – మనబడి, పల్లెప్రగతి, గ్రామపంచాయతీల భవన నిర్మాణాలు, మిషన్ భగీరథ లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతో గ్రామ పంచాయతీ ప్రజలతో చేపట్టి తెలంగాణ గ్రామ పంచాయతీలను దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడంలో మా వంతు కృషి చేశామని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణలో విప్లవాత్మకమైన మార్పును ప్రవేశపెట్టి ప్రజలతో, గ్రామపంచాయతీ సిబ్బందితో మమేకమై గ్రామాలను ఆరోగ్యవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు సరైన సమయంలో అందకపోయినా సొంత గ్రామాన్ని అభివృద్ధి చేయాలి, ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే క్రమంలో సొంత డబ్బులు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం వలన సరైన సమయంలో బిల్లులు రాక సర్పంచులు అప్పుల పాలయ్యారని అన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం నుండి తాము అధికారంలో ఉన్నప్పుడు గాని, మా పాలకమండలి గడువు ముగిసి పది నెలలు కావొస్తున్నాగాని ఇప్పటికీ పెండింగ్ బిల్లులు అందలేదని , 12,769 గ్రామపంచాయతీల సర్పంచుల యొక్క బాధలు వర్ణనాతీతం.పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు అందక గ్రామాలలో అస్తవ్యస్తమౌతున్న పారిశుద్ధ్య నిర్వహణ వ్యవస్థను చూసి మా మనసులు చలించిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు హరితహారం అనే పేరుతో ప్రతిష్టాత్మకంగా నాటిన మొక్కలకు నీరు పోసే నాధుడు లేక మొక్కలు విలవిలలాడుతున్నాయన్నారు. గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు అప్పులు చేసి ఖర్చుపెట్టిన సర్పంచులు బిల్లులు అందక ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. ఇదే విషయమై అధికారులకు,ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించినా ఫలితం శూన్యమని, దేశానికి పట్టుకొమ్మలైన గ్రామ పంచాయతీలను అభివృద్ధి పరచడంలో తమ పాత్ర ఎంతో ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన తమ డిమాండ్లను వెల్లడిస్తూ గ్రామపంచాయతీలలో సర్పంచుల యొక్క పెండింగ్ బిల్లులు మొత్తం వెంటనే చెల్లించాలన్నారు. బిల్లులు అందక ఆత్మహత్యలు చేసుకుని, విధి నిర్వహణలో మరణించిన సర్పంచ్ కుటుంబాలకు ప్రభుత్వం రూ.25 లక్షల ఆర్థిక సహాయం అందజేసి ఆయా కుటుంబాలను ఆదుకోవాలన్నారు. గ్రామాలలో ప్రస్తుతం సర్పంచులు లేనందున ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కమిటీలలో మాజీ సర్పంచులకు స్థానం కల్పించాలన్నారు. గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు సర్పంచులు చేసిన అప్పులు తీర్చలేక వ్యక్తిగత ఆస్తులు అమ్ముకొని అవస్థలు పడుతున్న మాజీ సర్పంచులను వారి కుటుంబాలను ఈ ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. డిసెంబర్ 2024 నెల చివరి వరకు బిల్లులు చెల్లించకపోతే డిసెంబర్ నెలలో నిరాహార దీక్షకు సైతం వెనకాడమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షులు వల్లూరు శ్రీనివాసులు, ప్రభాకర్ రెడ్డి, మండల కోశాధికారి నర్సింలు,మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిని కలిసిన ఇస్మాయిల్

### - అలంపూర్ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న శంషాద్ ఇస్మాయిల్



**అలంపూర్ మేజర్ న్యూస్ :** అలంపూర్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల అభివృద్ధి దేంగా ముందుకు దూసుకు వెళ్లే విధంగా ప్రతి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తను ముందుండి నడిపిస్తున్న శంషాద్ ఇస్మాయిల్ ముందుండి కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా నిలిచి వాటిని ముందుకు నడిపిస్తున్నాడని తెలంగాణ రాష్ట్ర పార్టీ ఇంచార్జి దీపా దాస్ మున్షి నీ కలిసి హైదరాబాద్లో మాజీ ఎమ్మెల్యే చతిస్గడ్ ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఆమెకు శాలువను కప్పి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకురాలు సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా శంషాద్ ఇస్మాయిల్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ తో కలిసి హైదరాబాద్లో ఆమెకు బ్రతక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ ఇస్మాయిల్ సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ తో కలిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దీపా దాస్ మూసి తో కలిసి సోనియా నదికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉస్మాయిల్ మాట్లాడుతూ అలంపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అన్ని విధాల సంపత్ కుమార్ అన్నదండలతో అండగా నిలుస్తానని ఏ ఒక్కరికి ఆపద వచ్చినా తాను ముందుండి వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. అలంపూర్ మండలంలో ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళ్తాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు శంషాబాద్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కనీసం మేట్ మస్టర్‌ను కేటాయించాలి : సీనియర్ మెట్ల సంఘం డిమాండ్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఎన్నో సంవత్సరాల నుండి సీనియర్ మేట్లుగా కొనసాగుతున్న వారికి కనీస మేటు మాస్టర్ అన్న కేటాయించాలని సీనియర్ మెట్ల సంఘం డిమాండ్ చేశారు సోమవారం నాడుమండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సీనియర్ మెట్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపేట భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ జిల్లాలోని నూతన గ్రామపంచాయతీలో ఏర్పడినప్పటి నుంచి అనేక సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకంలో కూలీలకు మాస్టర్ డిమాండ్ పెట్టి పని చేయిస్తూ కూలీలు పని ముగించుకొని ఇంటికి వచ్చేవరకు వారితో పాటు ఉండి అనునిత్యం విధులు నిర్వహిస్తూ కూలీల మాదిరిగానే వేతనం పొంది జీవనం కొనసాగిస్తున్న సీనియర్ మేట్లకు సంవత్సరంలోవందరోజుల పని దినాలు ముగిసిన తర్వాత అదేవిధంగా పనిలో కొనసాగిస్తూ ఎలాంటి వేతనం లేకుండా వెట్టిచాకిరి చేస్తున్నారన్నారు ప్రభుత్వము కాళీ ఉన్న గ్రామపంచాయతీలో ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయకుండా కాలయాపన చేస్తూ వారిని వెట్టి చాకిరికి గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా పని ప్రదేశాలలో ఎలాంటి తప్పిదాలు జరిగినా మెట్లనే బాధ్యులను చేస్తూ పని భారం మోపుతూ మనోవేదన గురిచేస్తుందన్నారు కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ఆన్లైన్ విధానంలోకి తీసుకొచ్చి మెట్ల ద్వారా పనిచేయించుకోవడమే కాకుండా ఆన్లైన్ డాటా చార్జీలు కూడా వారి పైనే భారం మోపుతూ ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించారు కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు కనీసం సీనియర్ మేట్లకు మేటు మస్టర్ కేటాయించాలని డిమాండ్ చేశారు దీనితోపాటు ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు లేనిచో ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలు చేపట్టడానికి కూడా వెనకాడమని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ మెట్ల సంఘం మండల అధ్యక్షులు చింత.చిన్న రాయుడు ఉపాధ్యక్షులు పి బాలస్వామి మండల నాయకులు పరుశరాములు తదితరులు పాల్గొన్నారు

## ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి : ఎస్పీ డీ. జానకి



**పాలమూరు మేజర్ న్యూస్:** ప్రజావాణిలో భాగంగా ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని ఎస్పీడీ జానకి అన్నారు సోమవారం ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి తక్షణ పరిష్కారం కోసం సంబంధిత ఎస్ఐ,సిఐ లకు ఫోన్ లో మాట్లాడి పలు సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలని ,సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తుందన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పై సర్వే కార్యక్రమం



**చిన్నంబావి మేజర్ న్యూస్:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాల్లో భాగమైన ఇందిరమ్మ ఇళ్ల పైన సర్వే కార్యక్రమం మండలం నందు అన్ని గ్రామ పంచాయతీలలో ప్రారంభించడం జరిగింది. ప్రజాపాలన కార్యక్రమంలో సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా రూపొందించబడిన ఇందిరమ్మ ఇండ్లు సర్వే యాప్ ద్వారా ప్రతి గ్రామంలో ఇట్టి సర్వేని నిర్వహించడం జరుగుతుందని కావున దరఖాస్తుదారులు ఇట్టి అవకాశాన్ని అందరు కూడా సద్వినియోగం చేసుకోవలని ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం రూపొందించిన యాప్‌తో పాటు ప్రభుత్వం మూడు ఇళ్ల ఆకృతులను రూపొందించింది. తక్కువ స్థలంలో రెండు గదులు, వంట గది, బాత్రూం వంటివి ఉండేలా ఇంజినీర్లు ఆకృతులను రూపొందించారని, యాప్‌ను సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ అభివృద్ధి చేసిందని ఎంపిడిఓ ప్రజలకు వివరించారు ఈ సర్వేలో భాగంగా ఈ రోజు వెలగొండ మరియు మియాపూర్ గ్రామంలో నిర్వహించిన సర్వేను ఎంపిడిఓ రమణా రావు పరిశీలించారు. కార్యక్రమంలో అధికారులు ప్రజలు పాల్గొన్నారు

## సమస్యలు పరిష్కరించాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు సోమవారం మూడవరోజు సామూహికంగా సెలవు పెట్టి నిరసన దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, ఎల్లగౌడ్, శ్యాంసుందర్, రేణయ్య, కాశీనాథ్ బాలనరసింహ,బాల చంద్రయ్య, శ్రీను, బాలమని పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిది లోని 13వ వార్డులో టి ఎఫ్ ఐ డి సి నిధులతో జరుగుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను పుర చైర్మన్ సత్యం పరిశీలించారు. కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు చైర్మెన్ సత్యం తెలిపారు, పనులు నాణ్యతగా త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు, ఆయన వెంట పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్ రెడ్డి, నక్క ప్రదీప్, శివ సాగర్, రుక్కయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.

## గురుకుల పాఠశాలను సందర్శన



వనపర్తి రూరల్ మేజర్ న్యూస్: వనపర్తి మండల పరిధిలోని చిట్యాల గ్రామ శివారులో గల మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాలను బంజారా గిరిజన రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్ సోమవారం సందర్శించారు. వి ద్యార్థులతో కలిసి మాట్లాడారు. విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కాకుండా నాణ్య మైన భోజనం అందించాలని మెనూ ప్రకారం పెట్టాలని ప్రిన్సిపాల్ గురువయ్య గౌడ్ కు తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులకు సరిపడా బాత్రూమ్ లు లేకపోవడం గుర్తించామని మరియు హాస్టల్ వెనక్కి భాగంలో చాలా పెద్ద గ్రౌండ్ ఉన్న పిచ్చి మొక్కలతో నిండిపోయింది అని, కనుక వెంటనే అధికారుల దృష్టికి తీసుకుపోయి వెనక భాగంలో ఉన్న గ్రౌండ్ ని శుభ్రం చేపిస్తామని అలాగే బాత్రూమ్ సమస్యను కూడా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని విద్యార్థులకు తెలిపారు. గిరిజన యువ నాయకులు అరవింద్ నాయక్ అరుణ్ నాయక్ శ్రీకాంత్ నాయక్ పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతోనే సమర్థవంతమైన సేవలు : ఎస్పీ డీ. జానకి





**పాలమూరు మేజర్ న్యూస్:** ప్రజల సహకారం వల్లనే పోలీస్‌శాఖ సమర్థవంతమైన సేవలను అందించగలు గుతుందని ఎస్పి డీ.జానకి అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా సోమవారం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కవాతు మైదానంలో నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సమస్యలను నేరుగా వినడం వల్ల పోలీసుల కృషిని ప్రజలకు చూపించడమే మా ఉద్దేశ్యం అన్నారు.శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని సూచించారు.పోలీసు శాఖ వినియోగంలో ఉన్న ఆధునిక ఆయుధాలు, ఎక్స్‌ప్లోసివ్ డిటెక్టివ్ పరికరాలు, కమ్యూనికేషన్ డివైజ్‌లు, క్లూస్ టీం పరికరాలు, సైబర్ క్రైమ్ అవేర్నెస్ ప్రదర్శన, పోలీసు శునక దళం (డాగ్ స్క్వాడ్) ప్రదర్శన, ట్రాఫిక్ నియంత్రణ పద్ధతులు, నేర అన్వేషణలో ఉపయోగించే ఆధునిక పరికరాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రదర్శనకు వచ్చిన విద్యార్థులు పోలీస్ శాఖకు సంబంధించిన వివరణలను ఆసక్తిగా తిలకించి , అనేక సందేహాలను నివృత్తి చేసుకున్నారు.కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రాములు, సురేష్ కుమార్, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, రమణా రెడ్డి, సుదర్శన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ గోపాల్, 1 టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, 2 టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్ అహ్మద్, ఉమెన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఆ రైలు కృష్ణయ్య, నగేష్ పాల్గొన్నారు.

# కెసిఆర్ దీక్ష దివాస్ వల్లే తెలంగాణ : మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు సుదీర్ఘ పోరాటం 11 రోజుల ఆమరణ దీక్ష వల్ల తెలంగాణ రాష్ట్రం డిసెంబర్ 9న ప్రకటించబడిందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు సోమవారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరి దయాదాక్షిణ్యాల వల్ల తెలంగాణ రాష్ట్రం రాలేదని కెసిఆర్ పోరాట అర్హత దక్షిత వలన రాష్ట్ర ప్రకటన వెలబడిన రోజు కాబట్టి ఈరోజు విజయ దివాస్ జరుపుకుంటున్నామని మాజీ మంత్రి అన్నారు తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంత్ ఆచారి పోలీస్ కిష్టయ్య యాదయ్య సువర్ణ లకు నివాళులర్పించారు అనంతరం గోపాలపేట మండల కేంద్రంలో నూతనంగా ఆవిష్కరించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ జ్యోతిరావు పూలే జగజీవన్ రామ్ లకు పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో వనపర్తి గోపాల్పేట మండల నాయకులు పాల్గొన్నారు.

# దుంపాయి కుంటలో లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల హద్దులు చూపించాలి





**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీ లోని దుంపాయి కుంట ప్రభుత్వ స్థలంలో నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాల హద్దులను చూపించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జిఎస్ గోపి డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని దుంపాయి కుంటలో లబ్ధిదారులతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ 1997లో ప్రభుత్వ స్థలం సర్వే నంబర్ 586, 587 లలో అప్పట్లో ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అప్పటినుంచి నేటి వరకు ప్రభుత్వ అధికారులు లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల హద్దులను చూపించకుండా నిర్లక్ష్యం చేశారని ఆయన ఆందోళన చెందారు. 2022 సంవత్సరంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులందరికీ ఇళ్లస్థలాల హద్దులను చూపించాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించిన ప్రభుత్వ అధికారులు ఏమాత్రం స్పందించడం లేదని ఆయన విచారం చేశారు. ఆ ప్రాంతంలోని ఇళ్ల స్థలాల పట్టాలు పొందిన లబ్ధిదారులందరూ అక్కడనే గుడిసెలు వేసుకుని నివాసం ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం కూడా హద్దులను చూపించకుండా జాప్యం చేశారని గోపి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జోక్యం చేసుకొని తక్షణమే లబ్ధిదారులందరికీ ఇళ్ల స్థలాల హద్దుల ఏర్పాట్లను చేసి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇండ్లు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు బి. వెంకటేష్, ఆర్ ఎన్. రమేష్, అజయ్, బుచ్చన్న, అనంతమ్మ శ్యాంసుందర్, రవి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పీఎం విశ్వకర్మ యోజన ట్రైనింగ్ సెంటర్ ఏక్కడ..?



నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్: జిల్లాలో పీఎం విశ్వకర్మ యోజన పథకం ద్వారా వివిధ చేతి వృత్తులకు చెందిన వారు జిల్లాలో దాదాపు 15 వందల నుండి 2 వేల దాకా దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తుంది. పీఎం విశ్వకర్మ యోజన స్కీం దరఖాస్తు చేసుకున్న తర్వాత లబ్ధిదారులకు ఆరు రోజుల నుండి 15 రోజుల వరకు శిక్షణ ఇవ్వవలసి ఉంటుంది. కానీ ఇంతవరకు జిల్లా కేంద్రంలో శిక్షణ కోసం ట్రైన్ సెంటర్ ఏర్పాటు చేయలేకపోవడం దరఖాస్తుదారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎంతో కష్టపడి పీఎం విశ్వకర్మ యోజన కింద ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నాక అందుకు సంబంధిత ట్రైనింగ్ సర్టిఫికెట్లు పోస్ట్ ద్వారా చేతికి అంది రోజులు గడుస్తున్న వాటిని ఏం చేయాలో తెలియక అధికారుల నుండి ఎలాంటి సమాచారం రాకపోవడం లబ్దిదారులకు అర్థం కానీ పరిస్థితి లో దరఖాస్తు దారులు శతమాతమౌతున్నారు. జిల్లాలో పీఎం విశ్వకర్మకు సంబంధించిన సరియైన అధికారి లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం వికారాబాద్ జిల్లా కు చెందిన అధికారి ఇన్చార్జిగా ఉన్నారని వారు ఎప్పుడూ వస్తారు ఎప్పుడు వెళుతారో అనే సమాచారం తెలియదు ఎలాంటి సందేహాలు ఉన్న వారిని సంపాదించాలని జిల్లా అధికారులు చేతులు దులుపుకుంటున్నారని అంటున్నారు. పీఎం విశ్వకర్మ యోజన లో ప్రతి రోజూ ప్రస్తుతం చేస్తున్న వృత్తి తాపీ మేస్త్రి గా దరఖాస్తు చేసుకోగా మహిళలు కుట్టు మిషన్ పని కోసం దరఖాస్తు చేసుకుంటే తాపీ మేస్త్రి కుట్టు మిషన్ కూడుతున్న వారి దరఖాస్తుల పరిశీలనలో పక్కకు పెట్టినట్లు చెబుతున్నారు. కొంత మంది చేతి వృత్తుల దరఖాస్తు దారులకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి శిక్షణ కోసం రావాలని చెప్పడంతో నారాయణపేట నుండి మహబూబ్ నగర్ కి దాదాపు 60 కిలోమీటర్ల ప్రయాణం ప్రతిరోజు చేయాలంటే చాలా ఇబ్బంది ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మరో వైపు శిక్షణ పొందిన తరువాత బ్యాంక్ అధికారులు లబ్ధి దారులను గ్యారెంటీ సిబిల్ ల పేర్లతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి వీలైనంత త్వరగా నారాయణపేట జిల్లా కేంద్రంలో ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని చాలామంది దరఖాస్తుదారులు కోరారు.

## మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్



**గోపాలపేట మేజర్ న్యూస్:** గోపాలపేట మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నతపాఠశాలో మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు జీవశాస్త్ర టాలెంట్ టెస్ట్ లో ఇంగ్లీష్ మీడియం లో మొదటి బహుమతి కె అనిల్ రెండవ బహుమతి కే జీవన్ కుమార్ తెలుగు మీడియాలో మొదటి బహుమతి ఎం మోహన్ రెండవ బహుమతి బి ప్రశాంతి ఇట్లు గెలుచుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ హెచ్ ఎన్ రమాకాంత్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జోగులాంబ ఆలయ హుండీ లెక్కింపు

**ఒక కోటి ఆరు లక్షల ఆదాయం**



**అలంపూర్ మేజర్ న్యూస్ :** శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయము నందు ఈ రోజు నిర్వహించిన హుండీ లెక్కింపు నందు శ్రీ అమ్మవారి హుండీ ద్వారా రూ. 87,02,578-00, శ్రీ స్వామి వారి హుండీ ద్వారా రూ. 1 8,63,642-00, అన్నదాన సత్రం హుండీ ద్వారా రూ. 38,216-00, మొత్తం కలిపి రూ. 1,06,04,436-00 ఆదాయం వచ్చినది. మరియు విదేశీ కరెన్సీ - %ఖూ ణశీశ్రీశ్రీశీతీం% 17, ఆస్ట్రేలియా కరెన్సీ 5, స్వీడన్ కరెన్సీ 1000, మిశ్రమ బంగారు 61 గ్రాములు, మిశ్రమ వెండి 513 గ్రాములు వచ్చినది. ఈ హుండీ లెక్కింపు శ్రీయుత సహాయ కమీషనర్, దేవాదాయ శాఖ, మహబూబ్‌నగర్ మధనేశ్వర్‌రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించబ డినది. ఈ కార్యక్రమము నందు ఆలయ ఈ.ఓ. పురేందర్ కుమార్, ఛైర్మెన్ బి. నాగేశ్వర్ రెడ్డి, ధర్మకర్తలు జగన్ మోహన్ నాయుడు, శ్రీమతి నాగ శిరోమణి, విశ్వనాథ రెడ్డి, జగదీశ్వర్ గౌడ్, గోపాల్, జి. వెంకటేశ్వర్లు, ఆలయ ఉప ప్రధాన అర్చకులు %ద% ఎక్స్ అఫిషియో సభ్యులు డి. ఆనంద్ శర్మ, అర్చక మరియు సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు, గద్వాల్, కొత్తకోట, కర్నూలు, హైదరాబాద్ కు చెందిన వివిధ సేవా సంస్థలు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**● ఏఐటిసి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ ముదిరాజ్**



ధన్వాడ మేజర్ న్యూస్: మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ యూనియన్ ధన్వాడ మండల కేంద్రంలో ఎంఈఓ కి వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న వంట కార్మికుల సమస్యల పట్ల అవస్థలు పడుతున్న కార్మిక సమస్యలు పట్టించుకునే నాథుడు లేడని ఏఐటిసి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంఈఓ ఎం గాయత్రికి అందజేశారు ఇట్టి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తాని ఎంఈఓ చెప్పడంతో కార్యక్రమం ముగిసింది కార్మికులు సువర్ణ అనురాధ ఎర్రమ్మ రాఘవేందర్ అంజమ్మ శివ లీల తదితరు పాల్గొన్నారు.

## ఎంపికపైన క్రీడాకారులు హాజరుకావాలి

**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండలంలోని పాతర్చేడ్ గ్రామంలో సోమవారం సి.ఎం కప్ లో భాగంగా గ్రామ పంచాయతీల నుండి ఎంపికపై క్రీడాకారులు జెడ్పిహెచ్ఎస్ పాఠశాల పాతర్చేడ్ గ్రామంలో నిర్వహించనున్నారని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. కావున క్రీడాకారులు. ప్రజాప్రతినిధులు.క్రీడా అభిమానులు పాల్గొనాలని ఎంపిడివో శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

## అయ్యప్ప కమిటీకి 75000 అందజేత

గోపాలపేట మేజర్ న్యూస్: గోపాలపేట మండల అయ్యప్ప కమిటీకి అయ్యప్ప స్వాములు 75 వేల ఎనిమిది వందల రూపాయలు నగదు అందజేశారు శాశ్వత సభ్యత నమోదుకు నగదు అందజేశారని తెలిపారు అయ్యప్ప స్వాములు కర్ణాకర్ శివ మహేష్ యాదగిరి ఐలవోని మహేష్‌లు కలిసి గురు స్వామి కాశీపతికి అందజేశారు ఈ కార్యక్రమంలో గురుస్వాములు భవన్ లగిశెట్టి శివరాజు మెకానిక్ యాదగిరి మేస్త్రి సాయిబాబా చెల్లపు శివ సింగోటం రాములు తదితరులున్నారు.



## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి : ట్రైన్ కలెక్టర్ గరీమా నూరుల్లా



**మక్తల్ మేజర్ న్యూస్:** చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని నారాయణపేట జిల్లా ట్రైన్ కలెక్టర్ గరీమా నూరుల్లా అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఆదేశాల మేరకు సీఎం కప్పు ఛాంపియన్షిప్ పోటీలను మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని పాఠశాలలకు, కళాశాలలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, యోగ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి నారాయణపేట జిల్లా ట్రైన్ కలెక్టర్ గరీమా నూరుల్లా హజరారయ్యారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు. అనంతరం ట్రైన్ కలెక్టర్ మాట్లాడుతూ బాలబాలికలు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడల వలన మానసిక ఉల్లాసము శారీరక దృఢత్వం సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. సమాజంలో గౌరవం ఉంటుంది. స్పోర్ట్స్ కోటాలో రెండు శాతం ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ బోగేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించి మక్తల్ కీర్తి ప్రతిష్టను పంచాలని అన్నారు. క్రీడలకు నా వంతు పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సతీష్ కుమార్, డివైఎస్ఓ వెంకటేష్ శెట్టి, ఎంఈఓ అనిల్ గౌడ్, జిల్లా సైకలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, ఎస్సై టు సేకరయ్య, ఏఎస్ఐ ఆచారి, వార్డ్ ఆఫీసర్స్ విష్ణు, శంకరయ్య, బసవరాజ్, పిడిలు విష్ణువర్ధన్ రెడ్డి, పరంజ్యోతి, ఈశ్వర్, నరేష్ , ఎం. రాజేశ్వరి, బి .రూప, బి .దీప, బి .జగదీష్, వెంకటేష్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం తొలి రాష్ట్ర మహా సభను విజయవంతం చేద్దాం




**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం టౌన్ ఫంక్షన్ హాల్ లో డిసెంబర్ 14న జరిగే 'సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం 'తొలి రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని వనపర్తి జిల్లా కోఆర్డినేటర్ జనజ్వాల, ప్రజా సంఘాల జిల్లా నేతలు పిలుపునిచ్చారు. సోమవారం వనపర్తి సిపిఐ ఆఫీసులో ప్రజాసంఘాల నేతలు రాష్ట్ర మహాసభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జనజ్వాలతోపాటు పలువురు నేతలు మాట్లాడారు. దేశంలో భిన్నత్వం, వైవిధ్యం కారణంగా ప్రజాస్వామ్య హక్కు, స్వేచ్ఛకు భంగం కలగకూడదన్న ఉద్దేశంతో రాజ్యాంగం మత స్వేచ్ఛకు చట్టపరంగా హామీ ఇచ్చిందన్నారు. కొన్ని శక్తులు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే రీతిలో మతతత్వ రాజకీయాలతో ప్రజలను మతపరంగా విభజించి సమాజంలో విద్వేషాలను రెచ్చగొడుతున్నారన్నారు. దీనికి విరుగుడుగా రాజ్యాంగ లౌకిక రాజ్యాంగ స్ఫూర్తిని రగిలించే రీతిలో ప్రజల్లో ప్రచారం చేయాలన్నారు. భిన్న కులాలు, మతాలు జాతుల మధ్య సామరస్యపూరిత సహజీవన సంస్కృతిని పెంపొందించే దిశగా సాహిత్య రచన జరగాల్సి ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లౌకిక ప్రజాస్వామ్య విలువలను గౌరవించే కవులు కళాకారులను సామూహిక రైటర్స్ ఫోరం తొలి రాష్ట్ర మహాసభ ద్వారా ఒక వేదిక మీదికి తెస్తోందన్నారు. ఇప్పటికే గద్వాల, నల్లగొండ, వరంగల్,సూర్యాపేట లలో జిల్లాల సభలు జరిగాయని, వనపర్తి జిల్లా సభలు త్వరలో నిర్వహిస్తామన్నారు. ఏఐటీయూసీ, టీజేఏసీ, పాలమూరు అధ్యయన వేదక, డి టి ఎఫ్ నాయకులు విజయ రాములు, గోపాలకృష్ణ, రమేష్, శ్రీరామ్, వేణుగోపాల్, ఏసోపు, రమేష్, శ్రీరామ్, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్ష మేరకు రాష్ట్రంలో ప్రజాపాలన ఓర్వలేకనే బిఆర్ఎస్, బిజేపీల విమర్శలు

**● టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి**




**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** ప్రజల ఆకాంక్ష మేరకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతున్నదని టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు నమ్మకంతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని, ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఏడాది పాలనపై ప్రజలు సంబరాలు చేసుకుంటుంటే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు విషాన్ని చిమ్ముతున్నాయని ఆరోపించారు. ఓర్వలేకనే ఈ పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ ఏడాది సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 160 సంక్షేమ పథకాలతో ప్రజలకు అందుబాటులో ఉందన్నారు. ప్రభుత్వం వచ్చిన 10 నెలల్లో 53,132 ఉద్యోగాలు భర్తీ చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపినట్లు తెలిపారు. జిల్లాకు ఒక ఏడాదిలోనే అభివృద్ధి కోసం రూ.15వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం 30 శాతం కూడా పనులు చేయని పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తి చేయడం కోసం సీఎం రేవంత్ రెడ్డి నిధులు కేటాయించడంతోపాటు సమీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశచరిత్రలో ఏకకాలంలో రూ.2లక్షల రైతు రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం చేసినట్లు తెలిపారు. సాంకేతికపరమైన కారణాల వల్ల మిగిలిపోయిన వారికి ఇటీవలే రైతురుణమాఫీ చేయడం జరిగిందన్నారు. యువతకు. చేయూత అందించాలనే ఉద్దేశంతో స్కిల్ యూనివర్సిటీ, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుల పదోన్నతులు చేపట్టడం జరిగిందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. జిల్లాలో దేవరకద్ర, జడ్చర్ల నియోజకవర్గాలకు కూడా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు మంజూరైనట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం ప్రజల సంక్షేమానికి పనిచేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో డీసీసీ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, మాజీ కౌన్సిలర్ బాలస్వామి. నాయకుడు లక్ష్మణ్ పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కరాటేలో కింగ్ షోటోకాన్ విద్యార్థులకు గ్రాండ్ చాంపియన్ షిప్‌లు




**పాలమూరు మేజర్ న్యూస్:** ఈనెల 8 తేదీనాడు హైదరాబాద్ మహానగరంలోని యూసుఫ్ గూడలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన మొదటగా గ్రాండ్ మాస్టర్ ఎంఎస్ జావీద్ జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్ ఓపెన్ చాంపియన్ షిప్ పోటీలు జరిగాయి ఈ పోటీలకు దాదాపు వివిధ రాష్ట్రాల జిల్లాల నుండి 1500 మంది విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు ఈ పోటీల లో జిల్లాకు చెందిన కింగ్ షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు పాల్గొని ఏకంగా మూడు గ్రాండ్ చాంపియన్షిప్ లు సాధించి విజయదుంబి మోగించారు సాధించినట్లు ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ తెలిపారు. ఈ పోటీల్లో కటాస్ మహ్మద్ అర్ట్ జమీల్ ఓపెన్ విభాగంలో గ్రాండ్ చాంపియన్షిప్ రూ.10వేల నగదు, మహ్మద్ హుజేఫ్ షరీఫ్ బ్రౌన్-బ్లాక్ బెల్ట్ వ్యక్తిగత కటాలో గ్రాండ్ చాంపియన్షిప్ రూ.5వేల నగదు, అండర్-12 ఏళ్ల వ్యక్తిగత కటాలో మహ్మద్ సాబేర్ పాషా గ్రాండ్ చాంపియన్షిప్ సాధించినట్లు తెలిపారు. ఈ విద్యార్థులు జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ రోడ్లు స్కూల్ ఆవరణలో కొన్నేళ్ల నుంచి కరాటే శిక్షణ పొందుతున్నట్లు తెలిపారు. జాతీయ, అంతర్జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధిస్తున్నట్లు తెలిపారు. ఈ విజయం సాధించిన విద్యార్థులను హజ్రత్ మౌలానా అలే మహ్మద్ షబ్బర్ పాషా ఖాద్రీ, చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్అలీ, మహ్మద్ సల్మాన్ అహ్మద్ ఖాన్ , డాక్టర్ మహ్మద్ షోయబ్ అహ్మద్ ఖాన్, సయ్యద్ అంజద్ హుస్సేన్ హాష్మి అభినందించి ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా వారు వీరికి శిక్షణ ఇచ్చినటువంటి మాస్టర్ మొహమ్మద్ జహంగీర్ పాషా ఖాద్రీ గారిని ప్రత్యేకంగా అభినందిస్తూ శాలువాతో మెమోటోతో వారిని సత్కరించడం జరిగింది ఈ పోటీలలో ఏకంగా మూడు గ్రాండ్ ఛాంపియన్ సాధించిన మహబూబ్నగర్ విద్యార్థులని వారు గర్వంగా తెలుపుతూ వారిని ప్రత్యేకంగా అభినందించారు.

## నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమం

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని నేడు ఉదయం 10 గంటలకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ , సింగారం నందు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిని జయ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లాలోని దివ్యంగులు అందరూ ఈ కార్యక్రమనికి పాల్గొని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు.

## తెలంగాణ జాగృతి ముఖ్య కార్యకర్తల సమావేశంలో దాసరి విజయ్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నివాసంలో ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశం ధ్వయించారు ఈ సమావేశానికి తెలంగాణ జాగృతి వనపర్తి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు దాసరి విజయ్ ముదిరాజ్ పాల్గొనీ అధ్యక్షురాలు కవితతో పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాలతి ,సంద అరవింద్, రవి, అమీర్ పాల్గొన్నారు.

## పలక బలపం వితరణ



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, దళిత సంఘం నాయకులు దండు అయ్యప్ప గారి 53వ పుట్టినరోజు సందర్భంగా నర్వ మండల కేంద్రంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. దండు అయ్యప్ప పుట్టినరోజు సందర్భంగా తన కుమారుడు దండు అజయ్ నర్వ గ్రామ అంగన్వాడి కేంద్రంలో బాల బాలికలకు పలక బల్పం అందించారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలని ఆ దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. నర్వ మండల వివిధ గ్రామ ప్రజలు మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి శ్రీకాంత్ రెడ్డి చిన్న అయ్యన్న. బోయ కావాలి కృష్ణ. ఎం నరసింహ ఎండి షఫీ. దండు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాలల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కేసు నమోదు చేయాలి



**పాలమూరు మేజర్ న్యూస్:** మాలల మనోభావాలు దెబ్బ తినేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, చుక్కా రామనర్సయ్య లపై కేసు నమోదు చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు కంచిమి గోపాల్, ఆ సంఘం నాయకులతో కలిసి సోమవారం ఎస్పీడీ జానకి ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 1న హైదరాబాదులోని పిరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన మాలల సింహ గర్జన, బహిరంగ సభ విజయవంతం కావడంతో జీర్ణించుకోలేని మందకృష్ణ మాదిగ మాలలు మనువాదులని, సైకోలని, మాలలను నోటికొచ్చినట్టు తిట్టడం దుర్మార్గమన్నారు. మాల ప్రజా ప్రతినిధులైన కాకా వెంకటస్వామి, గడ్డం వివేక్ వెంకటస్వామి, గడ్డం వినోద్ పై విషం కక్కారని వివరించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా మాలలను దొంగలు, దోపిడిదారులు అని విమర్శించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దొబ్బుకుతిన్నారని, మా కంచం కాడి మెతుకులు గుంజుకు తిన్నారని పాటల ద్వారా మాలల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తించిన వీరిద్దరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేయాల్సి వస్తుందని తెలిపారు. ఫిర్యాదు చేసిన ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు నర్సింహయ్య, కేశవులు, యాదయ్య,కృష్ణయ్య, శ్యాంసుందర్,వెంకట్ రాములు,చెన్నయ్య పాల్గొన్నారు.

## ఘనంగా టీవీఎస్ యుటిఎఫ్ జోగులాంబ గద్వాల జిల్లా మహసభలు

### - అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా రమేష్, గోపాల్ ఎన్నిక



**అలంపూర్ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లాలోని టీఎస్‌యూపీఎఫ్ను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకు వెళ్లి జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్న యుటిఎఫ్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే విధంగా మేము ముందు ఉండి పోరాడుతామని సోమవారం రోజు నూతనంగా టీఎస్ యుటిఎఫ్ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన డి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలంపూర్ పట్టణంలోని హరిత టూరిజంలో జరిగిన టీఎస్ యుటిఎఫ్ జోగులాంబ గద్వాల జిల్లా మహసభలు విజయవంతంగా జరుపుకోవడం జరిగిందన్నారు..ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా తిప్పన్న , ఆత్మీయ అతిథులుగా అలంపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ వెంకటెష్ ,ముఖ్య అతిథులుగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు రవిప్రసాద్ గౌడ్ , రవికుమార్ టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మాజీ కోశాధికారి కిష్టయ్య మండల విద్యాధికారి రాములు యు టి ఎఫ్ నాయకులు మాబుసాబ్ సార్ సలీం సార్ ,సుజ్ఞానం సార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా టీఎస్ యుటిఎఫ్ విద్యాభివృద్ధికి,ఉపాధ్యాయుల సంక్షేమానికి చేస్తున్న కృషిని తెలియజేశారు. అనంతరం టీఎస్ యుటిఎఫ్ జోగులాంబ గద్వాల జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా %ణ%.రమేష్, ప్రధాన కార్యదర్శిగా %వీ%.గోపాల్, ఉపాధ్యక్షులుగా కుమార్ నాయుడు కోశాధికారిగాజి వెంకటరమణ, మరియు జిల్లాకార్యదర్శులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రాజశేఖర్, బీసన్న, తిమ్మప్ప, చంద్రకాంత్, ఉషన్, ఆంజనేయులు, వనిత ,ఆంజనేయులు, రజని ,తిలక్, లక్ష్మణ, బీసన్న ,ఆడిట్ కమిటీ మెంబర్గా శేఖర్ గౌడ్ ,తదితరులను ఎన్నుకున్నారు.

## మద్యపానం సేవించి వాహనాలు నడపరాదు : ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం సోమవారం రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు మాట్లాడుతూ వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదు. రాష్ డ్రైవింగ్ చేయరాదు. పరిమిత వేగంలో వాహనాలు నడపాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ట్రాఫిక్ కానిస్టేబుల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు గోవింద్, వాహనదారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : హెడ్ కానిస్టేబుల్ బలరాం



**మక్తల్ మేజర్ న్యూస్:** పట్టణ కేంద్రంలో ప్రజలకు సామాజిక అంశాలైన సైబర్ నేరాలు, దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, బాల్యవివాహాలు చేయరాదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, డయల్100 కాల్స్ పై ప్రజలకు పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ బలరాం మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు సులభంగా డబ్బులు సంపాదించాలని, తప్పుడు మార్గాలను ఎంచుకొని, వివిధ రకాల సైబర్ నేరాలతో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఏ పోలీస్ కానీ, మరే ఇతర దర్యాప్తు సంస్థలు గాని డబ్బు అడగవని అన్నారు. ఒకవేళ సైబర్ మోసానికి గురి అయితే 1930 కి కాల్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మక్తల్ పోలీసులు మహేష్, అరుణ్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ బాస్ ప్రజావాణికి 16 ఫిర్యాదులు : ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్ మేజర్‌న్యూస్:** ఈ రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ. రావుల గిరిధర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలుసూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 16 మంది ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్సైలకు మరియు సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలియజేశారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 16 ఫిర్యాదులు 08, భూ ఫిర్యాదులు 04, పరస్పర గొడవలు 04, భార్యాభర్తలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు.

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి : అదనపు కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ బెన్ శాలం ఆదేశించారు.సోమవారం ప్రజావాణి సమావేశ మందిరం లో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి అదనపు కలెక్టర్ రెవిన్యూ బెన్ షాలం దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్ కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగామొత్తం 27 దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్ స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను సంబంధిత అధికారులకు సమావేశ మందిరంలోనే అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచందర్, ఏవో జయసుధ ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి : అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జెడ్పి సీఈవో యాదయ్య ,ఆర్డీవో సుబ్రహ్మణ్యంలతో కలిసి ప్రజల నుంచి అదనపు కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 41 ఫిర్యాదులు వచ్చినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్లూస్ టీం ఏఎస్ఐ రవి సాగర్‌కు ఎస్సైగా పదోన్నతి : ఎస్పి రావుల గిరిధర్




**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** పదోన్నతి ద్వార బాధ్యత మరింత పెరుగుతుందని, ప్రజలకు సమర ధ్వంతంగా సేవలం దించడం ద్వారా పోలీసుశాఖ గౌరవం పెరిగేలా పని చేయాలని వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో క్లూస్ టీం, ఏ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న కె, రవి సాగర్ ఎస్సైగా పదోన్నతి పొందినందున సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలలో ఎస్పీ రెండు స్టార్లను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. లభించిన పదోన్నతిని మరింత సమర్ధవంతంగా విధులు నిర్వహించి క్లూస్ టీం నేరం జరిగిన ప్రదేశంలో ఆధారాలను సేకరించి, నేర దర్యాప్తులో వివరాలను సేకరించే నూతన సాంకేతిక టెక్నాలజీతో డి.ఎన్.ఎ.శాంపిల్ కలెక్షన్ కిట్, బాడీ ఫ్లూయిడ్ కలెక్షన్ రక్తం, టూల్ కిట్, ఎల్.ఈ.డీ. సెర్చ్ లైట్, గ్యాస్ డిటెక్టర్, నేర ఆధారాలను భద్ర పరచి ఫోరెన్సిక్ సేఫ్ డ్రాయింగ్ క్యాబినెట్ వాటిని నేర దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నేర దర్యాప్తులో ఖచ్చితమైన ఫలితాలను సాధించి పోలీస్ శాఖ గౌరవాన్ని మరింత పెంచేలా విధి నిర్వహణ చేయాలని ఎస్పీ. గారు సూచించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరావు, డిసిఆర్, డిఎస్పీ, ఉమామహేశ్వరావు, వనపర్తి సీఐ కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నరేష్, సిసిఎస్ ఇన్స్పెక్టర్, రవిపాలు, తదితరులు ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**కోస్గి మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి సహాయ నిది నుండి బాధితుడికి లక్ష రూపాయల చెక్కును అందించినట్లు కాంగ్రెస్ నాయకులు తుడుం శ్రీనివాస్ తెలిపారు.సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పట్టంలోని శ్రీరామ కాలనీకి చెందిన కూర్కులమొగులప్ప కు గతంలో ప్రమాదం జరగడంతో కొడంగల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుముల తిరుపతిరెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లక్ష రూపాయల చెక్కును అందించడం జరిగిందని తెలిపారు. ఈసందర్బంగా ముఖ్యమంత్రి కి,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.ఈసందర్బంగా రఘువర్షన్ రెడ్డి,రాజేష్,బాలరాజు, ఇద్రిస్,మాస్టర్ శ్రీను,బెజ్జు రాములు, ఎజాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆశాలు చలో వైద్య కమిషనరేట్

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ఆశా కార్యకర్తల రెండు సంవత్సరములుగా పెండింగ్ లో లెప్రసి, పల్స్ పోలియో బిల్లులను వెంటనే విడుదల చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా కనీస వేతనం 18000 రూపాయలు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశంలోనే అమలు చేయాలని కోరుతూ నేడు హైదరాబాద్ వెళుతున్నట్లు ఆశా యూనియన్ సోమవారం ఒక ప్రకటనలు తెలియజేశారు. ఇట్టి సమస్య పై జిల్లా కేంద్రం లో డీఎం హెచ్ ఓ కార్యాలయంలో వైద్యాధికారి కి సోమవారము రోజు వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షులు బాలమణి, రాధిక,లక్ష్మి ఉన్నారు.

## సీఎంకప్ ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీడీఓ జయరాం నాయక్

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ఈరోజు ఉదయం 9 గంటలకు మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఉన్న క్రీడా ప్రాంగణంలో సీఎం కప్ 2024 మండల స్థాయి క్రీడా పోటీలకు సంబంధించిన ఏర్పాట్లను ఎంపీడీవో జయరాం నాయక్,ఎంఈఓ నాగ్యనాయక్, పిఈటిలు నాగరాజు, ఖాజామైనుద్దీన్, పుష్ప, అర్చన, గాయత్రి, సీనియర్ ఆటగాడు గోపాల్‌లతో కలసి పరిశీలించారు. కార్యక్రమ ప్రారంభానికి మండల పరిధిలోని అన్ని గ్రామాల వివిధ పార్టీల నాయకులు,పెద్దలు క్రీడాకారులు పాల్గొని జయప్రదం చేయాలి అన్నారు.

## కరటేలో గోపాల్పేట విద్యార్థులు ప్రతిభ

గోపాలపేట మేజర్ న్యూస్: హైదరాబాద్ యూసుఫ్ గూడా ఎల్బీనగర్ స్టేడియంలో జరిగిన ఫస్ట్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ కరెంట్ పోటీలలో గోపాలపేట పవర్ చోట కాన్ కరట్ విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు స్పైరింగ్ విభాగంలో అండర్ సిక్స్ ఇయర్స్ విభాగంలో జయ బాబు సిల్వర్ మెడల్ అండర్ ఎయిట్ ఇయర్స్ విభాగంలో విగ్నేష్ గోల్డ్ మెడల్ శ్రీశాంత్ గోల్డ్ మెడల్ వినయ్ బ్రాంజ్ మెడల్ హుస్సేన్ బ్రాంచ్ మెడల్ అండర్ 12 ఇయర్స్ విభాగంలో వరుణ్ గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలిపారు తొలకరి చినుకులు స్కూల్ కరస్పాండెంట్ పరిమళాదేవి గౌతమి లలితా పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ రుక్వేందర్ మాస్టర్ సురేందర్ రాజు సంధ్య నిఖిల్ యాదవ్ విద్యార్థులను అభినందించారు.




## మార్కెట్ యార్డ్ స్థల ఆక్రమణపై చర్యలేవి

**మాజీ ఎంపీటీసీ జి. బలరాం రెడ్డి**





**మక్తల్ మేజర్ న్యూస్:** పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో రోజు రోజుకు ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ సంబంధిత మార్కెట్ యార్డ్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని, దీంతో ఆక్రమణదారులు ఆడిందే ఆట పాడిందే పాటగా వ్యవహారం కొనసాగుతుందని మాజీ ఎంపిటిసి జి.బలరాం రెడ్డి ఆరోపించారు. మక్తల్ మార్కెట్ యార్డులో ఓ వ్యాపారి మార్కెట్ యార్డ్ స్థలాన్ని ఆక్రమించి నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మార్కెట్ యార్డ్ అభివృద్ధితో పాటు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గతంలో వ్యాపారులకు నామమాత్రపు రేటుతో ఒక్కొక్కరికి 400 గజాల చొప్పున స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. అయితే ప్రస్తుతం ఓ వ్యాపారి 400 గజాల స్థలానికి బదులుగా ముందు వైపు దాదాపు 12 ఫీట్ల స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాన్ని కొనసాగిస్తున్నాడని. ఈ విషయమై మార్కెట్ యార్డ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని. ఈ విషయమై సంబంధిత శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా మార్కెట్ యార్డులో కేటాయించిన దుకాణ సముదాయాలలో వ్యాపారులు తమ ఇష్టానుసారంగా ఇతర వ్యాపారాలను కొనసాగిస్తున్నారని, దీంతో రైతులు తమ పంటలను విక్రయించేందుకు ఇతర ప్రాంతాలకు తరలిస్తూ ఇబ్బందులు పడుతున్నారని ఆయన వాపోయారు.

## మార్షల్ ఆర్ట్స్‌లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు సన్మానం



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వైష్ణవి గంగోత్రిలు హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో గెలుపొంది ఇద్దరు విద్యార్థులు గోల్డ్ మెడల్, ఒకరు సిల్వర్ మెడల్ సాధించారు. హైదరాబాదులోని యూసుఫ్ గూడా లో ఆదివారం నిర్వహించిన మార్షల్ ఆర్ట్స్ కరాటే కటాస్ విభాగంలో ఈ మెడల్స్ సాధించినట్లు మాస్టర్ తెలిపారు.గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ మెడల్స్ అందజేసి శాలువాతో సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మధుసూదన్, ఉపాధ్యాయులు మన్యం, రఘు, ప్రకాష్,రాజు, మల్లేష్,మురలీ ప్రసాద్, శ్రీశైలం, విజయ్ కుమార్, సురేష్,స్నేహ,పిడి స్వరూప పాల్గొన్నారు.

## బోయిన్ పల్లి సబ్ సెంటర్‌లో వంద రోజుల క్షయ నిర్ధారణ (టి బి )శిబిరం

**మిడ్జిల్ మేజర్‌న్యూస్:** మిడ్జిల్ మండల పరిధి బోయిన్ పల్లి గ్రామ పంచాయతీలో తేదీ: 10-12-2024 మంగళవారం రోజు ఉదయం 9 గంటలకు బోయిన్‌పల్లి సబ్‌సెంటర్‌లో క్షయ నిర్ధారణ (టి బి )క్యాంపు లు నిర్వహించబడుతుంది. టిబి సింటమ్స్ రెండు వారాలకు మించి దగ్గు, తగ్గినప్పుడు రక్తం పడడం, రాత్రిపూట జ్వరం రావడం,డయాబెటిక్ పేషెంట్లను, హెచ్ఐవి పేషెంట్లను, క్యాంపు బోయిన్‌పల్లి గ్రామపంచా యతీ దగ్గరికి పంపియాలని. టిబి, తెమడ, ఎక్సరే పరీక్షలు చేయబడుతాయి. టిబి సింటమ్స్ ఉన్నవారికి ఇంజక్షన్ కూడా ఇవ్వబడును. ఈ కార్యక్రమన్ని మిడ్జిల్ మండల ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, యువజనులు, గ్రామ ప్రజలు పాల్గొని క్యాంపుని వియోగించుకోగలరు.

## స్నేహితురాలికి ఆర్థిక సహాయం చేసిన బాల్యమిత్రులు

**పెద్దమందడి మేజర్ న్యూస్:** పెద్దమందడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1998 -99 పదవ తరగతి చదివిన బాల్యమిత్రులు ఆపదలో ఉన్న స్నేహితురాలికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. తోటి స్నేహితురాలు కళ్యాణి భర్త వేణుగోపాల్ నాయుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్నేహితులు సోమవారం వారి స్వగ్రామం గద్వాల మండలం మేళ్ల చెరువు గ్రామానికి వెళ్లి తోటి స్నేహితురాలు కళ్యాణినీ పరామర్శించి రూ.56 వేలు ఆర్థిక సహాయం అందించి వారికి మనోధైర్యం కల్పించారు. భవిష్యత్తులో అండగా ఉంటామన్నారు.



## మార్కెట్ యార్డును తనిఖీ చేసిన కెవిఎన్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కెవిఎన్ రెడ్డి అకస్మిక తనిఖీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు, రైతుల పండించిన ధాన్యానికి మద్దతు ధరతోపాటు బోనస్ ను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు, రైతు పక్షపాతి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు, ఆయన వెంట విజయ్ కుమార్ రెడ్డి, కొండల్ రెడ్డి, శివ ప్రసాద్ ఉన్నారు.

## పదోన్నతి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



**మక్తల్ మేజర్ న్యూస్:** పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎస్సిలో సుదీర్ఘకాలం సేవలందించి పదోన్నతి, బదిలీపై వెళ్లిన పూర్వ ఉపాధ్యాయ బృందం జి. గోపాల్, ఎన్ శ్రీనివాస్ రావ్, బి.రవీందర్, డివనజ, కె. అనిత లను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు కన్యాకుమారి, ఉపాధ్యాయులు వివేకానంద, బాలరాజు సోమవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలోభాగంగా ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ మధురస్మృతులను నెమరువేసుకున్నారు . బదిలీ, పదోన్నతి పై వెళ్లిన వారు సన్మాన అనంతరం మాట్లాడుతూ.... విద్యార్థులు కష్టపడి బాగా చదివి మీ ఉపాధ్యాయులకు, తల్లి తండ్రులకు, మీరు చదివిన పాఠశాలకు మంచి పేరు తేవాలని, అలాగే మీరు భవిషత్తులో ఉన్నత స్థానంలో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామ్ మాధవ్ తో పాటు గ్రామ పెద్దలు శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తిరుపతి నరసింహులు, మామిళ్ళకిష్టప్ప, చందాపూర్ లక్ష్మన్న, పేట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ సందర్భంగా మాజి సర్పంచ్‌ల అరెస్ట్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** బిల్లులు చెలించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నారాయణపేట జిల్లా మాజీ సర్పంచ్ లు చలో హైద్రాబాద్ కార్యక్రమం నిర్వహించారు. వారిని హైదంబాద్ పరిసరాల్లోనే అరెస్ట్ చేసిబేగంబజార్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్ లకు రావాల్సిన బిల్లులు విడుదల చేయాలని చెప్పి చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టారు. మాజీ తాజా సర్పంచులు. వారిని అరెస్ట్ చేసి బేగంబజార్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. పెండింగ్ బిల్స్ కోసం సర్పంచుల చలో అసెంబ్లీ, అరెస్టు అయిన కోటకొండ మాజీలు సర్పంచ్ జయలక్ష్మి, ఉటకుంట తాండా సర్పంచ్ వెంకట్ నాయక్, బిజ్వార్ సర్పంచ్ వెంకట్ రెడ్డి, బొమ్మన్పడ్ సర్పంచ్ శ్రీనివాసులు నారాయణపేట్ జిల్లా సర్పంచులు పాల్గొన్నారు.అరెస్ట్ సందర్భంగానే మహిళలు అని చూడకుండా దురుడుగుగా ప్రవర్తించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.మాజీ సర్పంచులు తమ పదవి కాలంలో అప్పులు చేసి అభివృద్ధి పనులను చేద్దామని బిల్లులు రాక అప్పుల పాలయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే పెండింగ్ బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## టీఎస్ యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

**అమరచింత, మేజర్ న్యూస్:** టీఎస్ యుటిఎఫ్ నూతన కమిటీని సోమవారం అమరచింత మండల కేంద్రంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన నూతన కమిటీని ఎన్నుకున్నారు. టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఏ. ఆదాం, అధ్యక్షులుగా ఎస్ డి. అగ్రిప్ప, ఉపాధ్యక్షులుగా వీణాచారి, ప్రధాన కార్యదర్శిగా ఎం. రాము, సహాయ కార్యదర్శిగా మౌలానా, కోశాధికారిగా ఖలీద్, కమిటీ సభ్యులుగా సరస్వతి, ఆనందలక్ష్మి, శ్యామనాజ్, మాసూంబీ, జహీదాబేగం లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ సి పీ ఎస్ వెంటనే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులందరికీ వెంటనే పీఆర్సిని ప్రకటించాలని, పెండింగ్ డియేలను సకాలంలో చెల్లించాలని, నూతన విద్యా విధానాన్ని వ్యతిరేకించాలని ఆయన డిమాండ్ చేశారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
10 డిసెంబరు 2024

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు
















**మద్దూరు మేజర్ న్యూస్:** కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు కొత్తపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహిం చారు. సోమవారం కొత్తపల్లి చౌరస్తాలో సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షు డు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ అన్నా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, చెన్నప్ప, శ్రీనివాస్ రెడ్డి, పార్తివ గౌడ్, నీలా రెడ్డి, నిడ్జింత విజయ్, బాలు, తిమ్మారెడ్డి, వెంకట్, నారాయణరెడ్డి తదిరులు పాల్గొన్నారు.

**దామరగిద్దమేజర్ న్యూస్:** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్బంగా మండల నాయకులు ఈదప్ప,శరణ్ నాయక్,మ్యకలి హన్మంతులు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకో లేనిదని అన్నారు.తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి సోనియా గాంధీకి కానుక ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సింగిల్ విండో చైర్మన్ పుట్టి ఈదప్ప, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శరణ్ నాయక్, ముదిరాజ్ సీనియర్ నాయకులు మ్యాకలి హన్మంతు, ఎస్సి సెల్ జిల్ల యువనాయకులు అభిలాష్, పార్టీ నాయకులు ఖాజా,సాలె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**కోస్గి మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సోమవారం పట్టణంలోని శివాజీ చౌరస్తాలో సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్బంగా మండల పార్టీ అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోలేనిదని అన్నారు.తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి సోనియాగాంధీకి కనుక ఇచ్చారని అన్నారు.ప్రజాపాలనతో తెలంగాణ సుభిక్షంగా వున్నదని,ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు సక్రమంగా అమలవుతున్నాయని అన్నారు.6గ్యారంటీల వల్ల ఉచిత బస్ ప్రయాణం,ఉచిత కరెంటు,ఉచిత సిలిండర్ లాంటి పతకాలు అమలవుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అన్నకిష్టప్ప, బెజ్జు రాములు,తుడుం శ్రీనివాస్,టెంట్ నర్సిములు, బాలేష్, మాస్టర్ శ్రీనివాస్, ఇద్రిస్, రాజేష్, ఆనందరెడ్డి, ఎజాజ్, సలీం తదితరులు పాల్గొన్నారు.

***జూపల్లిలో ఘనంగా సోనియ గాంధీ జన్మదిన వేడుకలు***

***డిసిసి ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్***

**చారకొండ మేజర్‌న్యూస్:** మండలంలోని జూపల్లి గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు . డిసిసి ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్.కె ముస్తఫా ముజుభాయ్ లు కలిసి కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు సోనియాగాంధీ పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని వారు అన్నారు. తెలంగాణ తల్లి సోనియా గాంధీ అని వారు కొనియాడారు . కార్యక్రమంలో నాయకులు ఎల్క రామచంద్రి, సిరాజ్, అక్రం ,చిరంజీవి, జంగీర్, వెంకటయ్య, మల్లికార్జున్, ప్రశాంత్, మహేష్, సంజీవ్, రాములు, సుకూర్,ఆంజనేయులు, తిరుపతయ్య,తదితరులు పాల్గొన్నారు.

**నర్వ మేజర్ న్యూస్:** మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు నర్వ మండల కేంద్రంలో మాది రెడ్డి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. సోనియమ్మ జన్మదినం సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో భారీ కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నర్వ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నర్వ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యువ నాయకులు వివిధ గ్రామాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ ప్రత్యేకమైన రోజు సందర్భంగా, సోనియా గాంధీకి దేశంలోని ప్రముఖులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఆమె జీవిత ప్రయాణం, సేవా దృక్పథం, మరియు భారత రాజకీయాల్లో చేసిన కృషి తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది అని వారు అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లె పాగా ప్రశాంత్ , ప్రధాన కార్యదర్శి జగదీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ, టౌన్ అధ్యక్షులు రామకృష్ణ, %జుఇ% మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకట్ నారాయణ, మాజీ ఎంపీటీసీ నాగన్న,డైరెక్టర్ వైస్ యూత్ ప్రెసిడెంట్ మహేష్, కోటేష్,డైరెక్టర్ విజయ్, మండల ఓబీసీ సెల్ ఆవుల రాఘవేంద్ర, బాలస్వామి, రావుఫ్,అజ్జకొలు సాయిబాబా, రామన్ పాడ్ శ్రీధర్ రెడ్డి, వడ్డె రాజు, మాజీ సర్పంచ్ కొండన్నయాదవ్ , అగ్రహారం వెంకటన్న,తదితరులు పాల్గొన్నారు.

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో: సోమవారం ఏఐసీసీ అగ్రనాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బెక్కరి అనిత, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ తదితరులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, నాయకులు చంద్రకుమార్ గౌడ్, ఎన్ పి.వెంకటేష్, సీజే బెనహర్, సిరాజ్ ఖాద్రీ, సాయిబాబా, ఫయాజ్, మహ్మద్ అవేజ్, పీర్ సాధిక్, గంజి అంజనేయులు, బండి మల్లేష్, గులాం జహిర్ తదితరులు పాల్గొన్నారు.

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నిన్న సోమవారం మండల పరిధిలోని తీగలపల్లి గ్రామంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటూ, శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో తీగలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేతి కొప్పుల ఆశన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు యువకులు,పెద్దలు పాల్గొన్నారు.

**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు.మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం ముందు సోనియా జన్మదిన వేడుకల సందర్భంగా కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. .ఈ కార్యక్రమంలో విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్, మాజీ కోఆప్షన్ మహమూద్, శ్రీనివాస్ గౌడ్, ప్రతాప్ రెడ్డి వజీర్ బాబు, గంజి, బాలరాజ్, ప్రతాప్, ఫిలోగు, ఎల్ యం, రాజు, సురేష్ రామలింగం, చాకలి, అశోక్, పోర్ల వెంకటేష్, డి,వెంకటన్న, ఖాజా, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

**మక్తల్ మేజర్ న్యూస్:** పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొని మక్తల్ కాంగ్రెస్ పార్టీ తరపున సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మారెడ్డి, కట్ట సురేష్ గుప్త, గణేష్ కుమార్, ఏ రవికుమార్, చంద్రకాంత్ గౌడ్, గోలపల్లి నారాయణ, కావలి రాజేందర్, వాకిటి భాస్కర్, కట్ట వెంకటేష్ నాగరాజ్, కావలి ఆంజనేయులు, చందాపూర్ వెంకట రాములు, ఓబులేష్, చెన్నయ్య గౌడ్, ఫయాజ్, కల్వరి గోవర్ధన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**పెద్దమందడి మేజర్ న్యూస్:** ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు పెద్దమందడి మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సి.పెంటన్న యాదవ్ ,పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సి.పెంటన్న యాదవ్ పెద్దమందడి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, విష్ణువర్ధన్ రెడ్డి పెద్దమందడి మండల్ సింగల్ విండో అధ్యక్షుడు , పెద్దమందడి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లాయర్ త్రినాథ్,గట్టు మన్యం వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి , పెద్దమందడి మాజీ జెడ్పిటిసి వెంకట్ స్వామి,పెద్దమందడి బిసి సెల్ అధ్యక్షుడు రఘు, పెద్దమందడి మండల్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు వాహీద్ , పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీసోషల్ మీడియా గట్టు రాజు, మణిగిల్ల మాజీ సర్పంచ్ కొండా రవీందర్ రెడ్డి,సీనియర్ నాయకులు రాఘవేంద్ర రెడ్డి, బాల్ రాజ్, పల్లె సత్యనారాయణ, సురేష్, టైలర్ రవి, రాములు,రాఘవేంద్ర, ఎంపిటిసి రాజశేఖర్ శెట్టి, గూపని వెంకటేష్, గొల్ల పుల్లన్న, కురుమూర్తి, కే గోపాల్, గట్టు రత్నయ్య,కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీకార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ జీవిత బీమా చెక్కులు పంపిణీ చేసిన మాజీ మంత్రి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం మున్ననూరు గ్రామానికి చెందిన సోడే వెంకటయ్య సోడా చిట్టమ్మ సిలిండర్ గ్యాస్ అంటుకొన ప్రమాదంలో మరణించడంతో వారి కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ భీమ చెక్కును మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గ్రామంలో ఆ కుటుంబానికి అందజేశారు గ్రామానికి చెందిన మృతులు టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ఇన్సూరెన్స్ చేయడంతో ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయల చొప్పున నాలుగు లక్షల రూపాయలు వారికి కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ తిరుపతయా యాదవ్ గ్రామ అధ్యక్షులు సాయిరాం నరసింహారెడ్డి స్వామి నాగ శేషయ్య శేఖర్ యాదవ్ తదితరులున్నారు.

## ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి
### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి
### - ప్రజావాణికి 68 ఫిర్యాదులు



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 68 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్‌తో పాట్లు అదనపు కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్‌లు శివేంద్ర ప్రతాప్,మోహన్ రావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల పై సమీక్ష జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ళ పై జిల్లా కలెక్టర్ సమీక్షించారు.జిల్లాలో ఐకెపి,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఏర్పాటు చేసిన కొనుగోలు చేసిన ధాన్యం, చెల్లింపులు గురించి సంబంధిత శాఖ అధికారులతో సమీక్షించి సూచనలు చేశారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి కొనుగోలు చేసిన వెంటనే వారి వివరాలు ఆన్లైన్ లో ట్యాబ్ ఎంట్రీ త్వరగా పూర్తి చేయాలని,కొనుగోలు చేసిన ధాన్యం కు చెల్లింపులు త్వరగా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి. ఓ నర్సింహులు,జిల్లా సహకార అధికారి శంకరా చారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగంకు సన్మానం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నవాబుపేట మండల మార్కెట్ నూతన చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన హరలింగం ముదిరాజ్ ను శాలువాతో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం జిల్లా యూత్ ప్రెసిడెంట్ నవాబుపేట్ శ్రీకాంత్ ముదిరాజ్,ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో గిరి,సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు హరి నాయక్,జిల్లా అధ్యక్షులు ప్రేమ్ కుమార్ నాయక్,జడ్చర్ల అసెంబ్లీ ఇంచార్జ్ మాజీ సర్పంచ్ చందు,మండల ఉపాధ్యక్షులు దేశ్య నాయక్, వినోద్,నారాయణ,శ్రీను,వెంకటేష్,రాములు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయమే ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**చారకొండ: మేజర్ న్యూస్ :** అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ అదినేత సోనియగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఘనంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని కేక్ కట్ చేశారు. అంతకుముందు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళలు అర్పించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని పీహెచ్ సిలో నూతనంగా ఏర్పాటు చేసిన





108య అంబు లెన్సును డిఎంహెచ్ వో స్వరాజ్యలక్ష్మితో కలిసి ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రారంబించి అంబులెన్స్ ను నడిపా దు ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు, ఇతర ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను ఆసుపత్రులకు చేర్చేందుకు 108 వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిండని ఉన్నాడు. రాష్ట ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ట్రస్టు ద్వారా ప్రతి మండలానికి 108 అంబులెన్స్ సర్వీస్ ను కొనసాగిస్తుందని అన్నారు.

***గీత కార్మికుల రక్షణ కోసమే కాటమయ్య రక్షణ కిట్లు..***

గీత కార్మికుల రక్షణ కోసమే రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య రక్షణ కిట్లను అందజేయడం జరుగుతందని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. గీత కార్మికులు కాటమయ్య కిట్లను ధరించడం వల్ల ఏలాంటి ప్రమాదాలు చోటు చేసుకోవని అన్నారు. కాటమయ్య కిట్లు గీత కార్మికుల కుటుంబాలకు రక్షణ అనే విషయం మర్చి పోవద్దని ప్రతి గీత కార్మికుడు తగు జగురత్తలు పాటించాలని అన్నారు. కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే వంశీకృష్ణ గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లను అందజేశాడు. అనంతరం తహసిల్దార్ తో కలిసి ఎమ్మెల్యే వంశీకృష్ణ కల్యాణ లక్ష్మి లబ్దిదారులకు చెక్కులు పంపిణి చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి మహేందర్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్ రామ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గ్యార లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిని జైపాల్ , కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు పానుగంటి అంజయ్య, అనిశెట్టి నాగేందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యకుడు గణేష్ గౌడ్, నాయకులు గుండె శివగౌడ్, శ్రీపతిరావు, సురేందర్ రెడ్డి , గీతకార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులను చెల్లించకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం...!

- పోలీసులతో అరెస్టులు చేయించి మా గొంతులను నొక్కలేరు
- మాజీ సర్పంచ్ గుడిబండ గోపి నాయక్
- సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు పోరాటం ఆగదు
- సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు తిరుపతి నాయక్ హెచ్చరిక



**బాలానగర్ మేజర్ న్యూస్ :** పెండింగ్ బిల్లులను చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని తమ పెండింగ్ బిల్లు చెల్లించడంతోపాటు తమ సమస్యలను పరిష్కరించే వరకు తమ పోరాటం ఆగదని బాలానగర్ మండల మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు తిరుపతి నాయక్, వాయిల్ కుంట తండా మాజీ సర్పంచ్ గుడిబండ గోపి నాయక్ స్పష్టం చేశారు. సోమవారం ఈ మేరకు రాష్ట్ర సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తే పోలీసులతో అరెస్టులు చేయిస్తున్నారని మండిపడ్డారు. మాటిమాటికీ సర్పంచులకు అక్రమ అరెస్టులు చేయడం ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదన్నారు. అరెస్టులతో బంధిలతో ఈ రాష్ట్రాన్ని ఏలడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఎలక్షన్ కంటే ముందు సర్పంచుల బిల్లులు చెల్లించి ఆదుకుంటామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఇచ్చిన మాట విస్మరిస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం తమపై ఎన్ని కుట్రలు కుతంత్రాలు పడినా తమ న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. అరెస్టు చేసిన వారందరిని బేషరతుగా వెంటనే విడుదల చేయాలని గోపి నాయక్ , తిరుపతి నాయక్ డిమాండ్ చేశారు.



## కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రిని కలిసిన శివ కుమార్

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివి వేకానంద సేవ బృందం అధ్యక్షుడు శివ కుమార్ సోమవారం ఢిల్లీలో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఒకటే దేశం ఒకటే ఎన్నికలు పై చర్చించి, దేశంలో ఒకేసారి ఎన్నికలు జరగడం వలన కలిగే లాభాలు పై



శివకుమార్ మంత్రికి వివరించినట్లు తెలిపారు, వివిధ రాష్ట్రాల నుంచి సేవ రంగంలో కృషి చేస్తున్న యువత అంత "సంవిధాన్ సపోర్ట్ " అనే బృందంగా కలిసి దేశం మొత్తం లో ఉన్న పార్లమెంట్ సభ్యులను పార్టీలకు అతీతంగా కలిసి ఈ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సంవిధాన సపోర్ట్ సభ్యుడు మౌళి కిషోర్ తదితరులు ఉన్నారు.

## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757